

హోరాహోరీగా హాకీ పోటీలు

నక్కపల్లిలో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి హాకీ పోటీలు పోటాపోటీగా జరిగాయి. 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

8లో



నూకాంబిక హుండీ లెక్కింపు

అనకాపల్లి టౌన్: నూకాంబిక ఆలయంలో హుండీలు లెక్కించగా 34 రోజులకు రూ.20.32 లక్షలు లభించాయి.



స్వచ్ఛతపై ఎగ్జిబిషన్

విశాఖ: ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం విశాఖ మ్యూజియంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అనకాపల్లి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94407 96001 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

17-09-2023

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాయకరావుపేట	రూ. 1,400/-
నర్సీపట్నం	రూ.1,400/-
మాడుగుల	రూ. 1,600/-
అనకాపల్లి	రూ. 1,400/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
యలమంచిలి	రూ. 1,155/-
పెందుర్తి	రూ. 1,600/-
చోడవరం	రూ. 1,400/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

న్యూస్‌రీల్

కేంద్ర బృందం కొత్తపెంట హెల్త్ క్లినిక్ పరిశీలన



మందుల నిల్వలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

దేవరాపల్లి: వేచలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తపెంట హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ టీమ్ (ఎన్‌క్వాస్) శనివారం సందర్శించింది. ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన మనోజ్, షకీలాలతో కూడిన జాతీయ బృందం వేచలం పీహెచ్‌సీ వైద్యాధికారి బి.హారిక సమక్షంలో హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల్లో నాణ్యతను పరిశీలించింది. ఈ కేంద్రంలో కల్పిస్తున్న సౌకర్యాలు, వైద్య పరికరాలను పరిశీలించారు. ఓపీ సేవలు, ల్యాబ్‌లో పరీక్షలు, ప్రసవాలు, మాతా శిశు సంరక్షణ, స్కూల్ హెల్త్, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ, క్లోరినేషన్, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర అంశాలపై స్థానిక వైద్య సిబ్బందిని ఆరా తీశారు. హెచ్‌ఐవీ, టీబీ, లెప్రసీ రోగులకు అందించే సేవలపై స్థానిక వైద్య సిబ్బందిని ఆరా తీయడంతోపాటు ఎన్‌క్వాస్ టీమ్ సభ్యులు స్వయంగా ఒక రోగికి ఫోన్ చేసి ఆరా తీశారు.

రాష్ట్ర స్థాయి రెస్టింగ్ పోటీలకు ఎంపిక



నవీన్, మహేష్‌కుమార్

కోటకోట: డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రెస్లింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 17 ఏళ్లలోపు విభాగంలో కొయ్యూరు ప్రభుత్వ ట్రైబల్ ఆశ్రమ పాఠశాలలో ఉమ్మడి జిల్లాల రెస్లింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో డీపీఎన్ జెడ్పీ హైస్కూలు విద్యార్థులు ఎన్.నవీన్, ఆర్.మహేష్‌కుమార్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను కైవసం చేసుకొని రాష్ట్ర పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం ఎం.ఆర్.వి.అప్పారావు, పీడీ వేదుల ప్రభాకరరావు శనివారం తెలిపారు.

రేపు స్పందన లేదు

తుమ్మపాల: ఈనెల 18వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ఉండదని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఈ వారం 'స్పందన'ను రద్దు చేసినట్టు తెలిపారు.

విఘ్నాలు తొలగించే
సకల శుభకరుడు

ఈ ఆలయంలోని స్వయంభూ విఘ్నేశ్వరుడికి ప్రదక్షిణ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఓ నమ్మకం. అందుకే భక్తులు మొదట 11 ప్రదక్షిణలు చేసి, తమ అభీష్టం తీరిన తరువాత 48 సార్లు ప్రదక్షిణ చేస్తారు. చోడవరం శ్రీస్వయభూ విఘ్నేశ్వరుడి క్షేత్రం, ఇక్కడ స్వామి కొలువు దీరడం వెనుక ఆసక్తికరమైన విశేషాలున్నాయి.

- కోరికలు తీర్చే వేలుపు స్వయంభూ విఘ్నేశ్వరుడు
- ప్రదక్షిణలతో కష్టాలు పటాపంచలు
- రేపటి నుంచి చోడవరంలో నవరాత్రి ఉత్సవాలు
- నిర్వహణకు భారీ ఏర్పాట్లు

చోడవరం: కోర్కెలు తీర్చే బొజ్జగణపతిగా.. శుభాలు కలిగించే వేలుపుగా పూజలందుకుంటున్న చోడవరం శ్రీ స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఈ ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. సుమారు 300 ఏళ్లనాటి చరిత్ర కలిగిన ఇక్కడ విఘ్నేశ్వరుని విగ్రహం నడుమ పైభాగం మాత్రమే దర్శనమిస్తుంది. స్వామివారి తొండం చివరిభాగం పైకి కనిపించదు. ఈ విగ్రహం ఏటేటా పెరుగుతుందనే నమ్మం భక్తుల్లో ఉంది. పాతచెరువు ఒడ్డున ఉన్న ఈ స్వయంభూ వినాయకుని విగ్రహాన్ని పక్కనే ఉన్న శ్రీ స్వయంభూ గౌరీశ్వరాలయంలోకి తరలించడానికి అప్పట్లో తవ్వకాలు జరిపించగా ఎంతపాడవు తవ్వినా స్వామివారి తొండం చివరి భాగం కనిపించకపోవడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నట్టు పూర్వీకులు చెబుతుంటారు. దేవదాయ ధర్మాదాయశాఖ ఆధీనంలో స్వామి వారికి పూజలు జరుగుతూ పుణ్యక్షేత్రంగా ఈ ఆలయం విరాజిల్లుతోంది. ఇప్పటి వరకు ఆలయానికి ఉత్తర రాజగోపురం మాత్రమే ఉండేది. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చొరవతో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో తూర్పు, పశ్చిమం, దక్షిణ రాజగోపురాలు నిర్మించారు. సుమారు 40 అడుగుల ఎత్తులో నిర్మించిన తూర్పు రాజగోపురం ఆలయానికి సరికొత్త ఆధ్యాత్మిక శోభను తెచ్చింది. మొదటి సారిగా కొత్తగా నిర్మించిన తూర్పు రాజగోపురం ద్వారా ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు.



చోడవరం క్షేత్రంలో వెలసిన స్వయంభూ విఘ్నేశ్వరుడు



విద్యుత్ కాంతులతో ఆలయ ప్రాంగణం

26వ తేదీ వరకూ ఉత్సవాలు

ఈనెల 18వ తేదీ 26వ తేదీ వరకూ జరగనున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేలాదిగా వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. సోమవారం తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజతో చవితి పూజలు, నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి వెంకటరావు, కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో వేదపండితులు పూజలు జరపనున్నారు. ఈ తొమ్మిది రోజులూ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ప్రదక్షిణ చేస్తే అభీష్టసిద్ధి

11 సార్లు ప్రదక్షిణ చేస్తే కోరుకునే కోరికలు సిద్ధింపజేసే దేవునిగా స్వయంభూ విఘ్నేశ్వర స్వామిని భక్తులు నమ్ముతారు. ఈ ఆలయానికి మొదటి సారిగా వచ్చిన భక్తులు ఆలయ గర్భ గుడి చుట్టూ 11సార్లు ప్రదక్షిణ చేసి కోర్కెలు తీరిన తర్వాత 48సార్లు ప్రదక్షిణ చేయడం పరిపాటి. నవరాత్రుల్లో దర్శనం ఎంతో మేలు చేస్తుంది.

– కొడమంచిలి చలపతిరావు,
ఆలయ ప్రధాన అర్చకుడు

మట్టి విగ్రహం.. గట్టి సంకల్పం

- 'చిన్నారుల చేతుల్లో మట్టి గణపతి' కార్యక్రమానికి విశేష స్పందన
- 'సాక్షి' మీడియా గ్రూప్, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహణ

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP



మాట్లాడుతున్న ఎస్పీ మురళీకృష్ణ, వేదికపై హిమశేఖర పాఠశాల వైస్ చైర్‌పర్సన్ సౌజన్య

తుమ్మపాల: సాక్షి మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన 'చిన్నారుల చేతుల్లో మట్టి గణపతి' కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. డాక్టర్ హిమశేఖర ఇంగ్లీషు మీడియం స్కూల్లో శనివారం జరిగిన కార్యక్రమాన్ని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ స్కూళ్లకు చెందిన 200 మందికి పైగా 12 నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులు హాజరై మట్టి విగ్రహాలను తయారుచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయలను గౌరవిస్తూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకునేలా మట్టి విగ్రహాలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇది చిన్నారులకు ఎంతో ముఖ్యమైన పండగ.. అలాంటి చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు కలిగించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యమిద్దామని చెప్పారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందన్నారు. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్న 'సాక్షి మీడియా గ్రూప్', ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంకల్పాన్ని అభినందించారు. డాక్టర్ హిమశేఖర పాఠశాల వైస్ చైర్‌పర్సన్ సౌజన్య మాట్లాడుతూ.. ఎకో ఫ్రెండ్లీ గణేష్ కార్యక్రమంలో తమ పాఠశాల భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో అవగాహన కలిగి.. వారి ద్వారా మరింతమందికి మట్టి గణపతి ప్రాధాన్యం తెలుస్తుందన్నారు. అనంతరం మట్టి వినాయకుడిని బాగా తయారు చేసిన పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి స్టాఫ్ రిపోర్టర్ బి.ఎస్.వి.లోవరాజు, అడ్వర్టయిజ్‌మెంట్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ ఎం.వి.ఆర్.మూర్తి, సాక్షి సిబ్బంది ల్గొన్నారు.



తాము తయారు చేసిన మట్టి విగ్రహాలతో చిన్నారులు





మొదటి బహుమతి అందిస్తున్న హిమశేఖర పాఠశాల వైస్ చైర్‌పర్సన్ సౌజన్య, విజేతలతో ముఖ్యఅతిథులు

విజేతలు వీరే..

ప్రథమ బహుమతి కె.వరుణ్‌వీర (హిమశేఖర స్కూల్), ద్వితీయం ఎ.మనోజ్ (హిమశేఖర), ఎం.ప్రభు (ఎంజేపీ స్కూల్), కన్సొలేషన్ బహుమతులు సునీత, జాస్మిత (8వ తరగతి), కె.అరవింద్ (7వ తరగతి), టి.రేవంత్, ఎల్.హర్ష (8వ తరగతి), ఎ.మోక్షిత (7వ తరగతి), ధనుష్ (8వ తరగతి), ఆర్.భరద్వాజ్ (7వ తరగతి), సీహెచ్ వంశీకృష్ణ, పి.త్రిశాంత్ (5వ తరగతి)లకు అందజేశారు.

కాపునేస్తం @రూ.27.18 కోట్లు

- జిల్లాలో 18,122 మంది మహిళలకు లబ్ధి



వైఎస్సార్ కాపునేస్తం చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న జేసీ ఎం.జాహ్నవి

తుమ్మపాల: ప్రతి మహిళా ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జేసీ ఎం.జాహ్నవి తెలిపారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా 2023 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వరుసగా నాలుగో ఏడాది నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో శనివారం ప్రారంభించారు. ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టర్ కార్యాలయంలో లబ్ధిదారులతో కలిసి జేసీ వీక్షించారు. జిల్లాలో లబ్ధిదారులకు జమ చేసిన రూ.27.18 కోట్ల చెక్కును ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా జిల్లాలోని కాపు, బలిజ, ఒంటరి, తెలగ సామాజిక వర్గాలకు చెందిన 18,122 మంది మహిళలకు రూ.27,18,30,000 అందిస్తున్నట్టు చెప్పారు. ఆయా సామాజిక వర్గాలకు చెందిన పేదకుటుంబాల్లో 45 నుంచి 60 ఏళ్ల వయస్సు గల ప్రతి మహిళకు పథకాన్ని అమలు చేసినట్టు తెలిపారు. ఒక్కో మహిళకు ప్రతి ఏటా రూ.15వేల చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.75 వేల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, గ్రామవార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజులావాణి, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

● ఓజోన్ రక్షతి రక్షితః

ప్రపంచ ఓజోన్ డే సందర్భంగా శనివారం మాకవరపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓజోన్ అక్షరాకృతిలో చేసిన విన్యాసం ఆకట్టుకుంది. హెచ్‌ఎం అచ్యుతరామయ్య అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలోనూ ఓజోన్ ఆకారంలో విద్యార్థులు ఏర్పడ్డారు. మాకవరపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గొడుగులతో ఓజోన్ డే నిర్వహించారు. అందరూ మొక్కలు నాటాలని నినాదాలు చేశారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రాము, గడ్డినాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– మాకవరపాలెం



ఓజోన్ ఆకృతిలో ఏర్పడ్డ మాకవరపాలెం హైస్కూల్ విద్యార్థులు




చోడవరం: అడ్డూరులో ఓజోన్ పొర ప్రాధాన్యాన్ని వివరించే విధంగా విద్యార్థుల ప్రదర్శన

ఇథనాల్ ఉత్పత్తితో లాభసాటిగా చెరకు సాగు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ హేమప్రభ

అనకాపల్లి టౌన్: చెరకు నుంచి ఇథనాల్ ఉత్పత్తి చేపట్టడం ద్వారా రైతులు చెరకు సాగును లాభసాటిగా మలుచుకోవచ్చని కోయంబత్తూరు సుగర్‌కేన్ బ్రీడింగ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ జి.హేమప్రభ తెలిపారు. ప్రముఖ చెరకు శాస్త్రవేత్త గోలి నరసింహరావు స్మారకోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శనివారం శాస్త్రవేత్తలతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చెరకు పంటలో అనేక సాగు సమస్యలను ఆధునిక పరిజ్ఞానంతో పరిష్కరించవచ్చని తెలిపారు. చెరకు సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించాలని చెప్పారు. ఆధునిక వంగడాలను ఉపయోగించి సగటు దిగుబడులను పెంచుకోవచ్చన్నారు. ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ పి.వి.కె.జగన్నాథరావు మాట్లాడుతూ చెరకు పరిశోధన స్థానం ద్వారా పంట అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ జి.హేమప్రభను ఏడీఆర్ జగన్నాథరావు దుశ్శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. వ్యవసాయ వర్సిటీ పాలకవర్గ సభ్యుడు డాక్టర్ పి.గురుమూర్తి,సాయిలక్ష్మి, ఏపీ చెరకు కమిషనర్ వి.వెంకట్రావు, శాస్త్రవేత్తలు డి.ఆదిలక్ష్మి, డి.ఉమామహేశ్వరరావు, విశాలాక్షి, శ్రీదేవి, ఆర్.సరిత పాల్గొన్నారు.



క్లుప్తంగా

శతాధిక వృద్ధురాలు మృతి



మునగపాక: టి.సిరసపల్లికి చెందిన శతాధిక వృద్ధురాలు పెంటకోట నాయుడమ్మ (101) శనివారం మృతి చెందారు. ఆమెకు ఆరుగురు కుమారులు, ఒక కుమార్తె, ఏడుగురు మనవళ్లు, 14 మంది మనవరాళ్లు ఉన్నారు. 1922లో ఆమె జన్మించారు. 15 ఏళ్ల క్రితం నాయుడమ్మ భర్త వీరునాయుడు మృతి చెందారు.

బావిలో దూకి యువకుడి ఆత్మహత్య

నర్సీపట్నం: బావిలో దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టౌన్ ఎస్సై సుధాకర్ వివరాల ప్రకారం.. చోడవరానికి చెందిన కె.రంజిత్(26) నర్సీపట్నం మున్సిపాలిటీ పాత బస్టాండ్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. సమీపంలో దగ్గర బంధువులు నివాసం ఉంటున్నారు. అయితే భర్త లేని సమయంలో మహిళ(30)ను తన కోరిక తీర్చాలని రంజిత్ ఇబ్బంది పెట్టాడు. ఆమె అంగీకరించకపోవడంతో దాడి చేసి గాయపరిచాడు. బాధితురాలి బంధువులు కొడతారని భయపడిన అతడు సమీపంలో ఇందిరా మార్కెట్‌లోని బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడి కుటుంబానికి సీఎం సహాయనిధి



బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: గొంతు సంబంధిత(కండపేరుపోయి ఊపిరితిత్తుల గాలి గొట్టం మూసుకుపోయింది) వ్యాధితో బాధపడుతున్న మున్సిపాలిటీ 27వ వార్డుకు చెందిన రెండేళ్ల బాలుడు కర్రి మోహిత్ కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి రూ.5.70 లక్షలు మంజూరైంది. ఆ చెక్కును క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ శనివారం అందజేశారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా వార్డు పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకి బాలుడి సమస్యను తల్లిదండ్రులు శంకర్, సంయుక్త తెలిపారు. విశాఖ రెయిన్‌బో ఆస్పత్రిలో రూ.15 లక్షలతో బాలుడికి ఆపరేషన్ చేయించినట్టు చెప్పారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సీఎం సహాయ నిధి మంజూరు చేయించారు. పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివకుమార్, వార్డు ఇన్‌చార్జ్ కొణతాల వరలక్ష్మి, మున్సిపాలిటీ సచివాలయాల కన్వీనర్ టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయానికి రోడ్డు సౌకర్యం



కొండపైకి నిర్మించిన సీసీరోడ్డు



కొండపైకి నిర్మించిన రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

- ప్రారంభించిన పాయకరావుపేట ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి: గ్రామీణ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయానికి వెళ్లేందుకు విఘ్నాలు తొలగి పోయాయి. ప్రభుత్వం దాతల సహకారంతో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును శనివారం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభించారు. ఇక్కడ కొండపై స్వామివారిని ఏటా వినాయక చవితికి వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు. కొత్త వాహనాలకు ఇక్కడ పూజలు చేసి పని ప్రారంభిస్తే దిగ్విజయంగా పూర్తవుతుందని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో కొండపైకి రోడ్డు లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడేవారు. ఈ విషయమై స్థానిక పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి గడప గడపకు నిధుల్లో రూ.4 లక్షలు రోడ్డు కోసం కేటాయించారు. ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టరు వీసం రామకృష్ణ, మండల పరిషత్ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించారు. దేవవరం గ్రామానికి చెందిన ఇందుకూరి వెంకటేశ్వరరాజు, వారి కుమారులు సుధరాజు, రవిరాజు రూ.లక్ష, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు రూ.50 వేలు, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు రూ.50 వేలు, పోతల తాతబ్బాయి రూ.50 వేలు, మిగతా దాతలు ఇచ్చిన విరాళాలు, సిమెంటు బస్తాలతో రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి జీర్ణోద్ధరణకు చేరుకున్న గర్భాలయాన్ని పునర్నిర్మించేందుకు మెయిన్‌రోడ్డుపై ఆర్చి నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, సర్పంచ్ రాఘవకుమారినర్సింహమూర్తి, పార్టీ మండలాధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, ఉప సర్పంచ్ వేగేశ్న చంటి, ఆలయ మాజీ చైర్మన్ దండు బలరామరాజు, దాతలు సుధారాజు, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు శేషారత్నం పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ఉంటాం

- ఏపీఐఐసీ పైపులైన్ ప్యాకేజీ పరిహారం చెక్కులు 71 మందికి పంపిణీ



చెక్కులు అందజేస్తున్న యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు

అచ్యుతాపురం(అనకాపల్లి): మత్స్యకారులకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని యలమంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి రమణమూర్తి రాజు(కన్నబాబు) తెలిపారు. శనివారం అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పూడిమడక ఏపీఐఐసీ పైపులైన్ ప్యాకేజీ పరిహారాన్ని చెక్కుల రూపంలో 71 మందికి డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మతో కలిసి ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ టీడీపీ హయాంలో పైపులైన్ ప్యాకేజీ పరిహారంలో అవకతవకలు జరిగాయని అప్పటి రెవెన్యూ అధికారి ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. తాను అధికారంలోకి వచ్చినప్పటికే పూడిమడకలో చాలా మంది నష్టపోయారన్నారు. అయినప్పటికీ అర్హులందరికీ పరిహారం అందిస్తున్నామని తెలిపారు. పరిహారం అందుకోవాల్సిన వారు ఇంకా ఉన్నారని, వారికి త్వరలోనే అందిస్తామని తెలిపారు. ఎవరైనా పైపులైన్ ప్యాకేజీ పరిహారం అందుకుంటున్న వారి దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జెడ్పీటీసీ లాలం రాంబాబు, ఎంపీపీ భర్త కోన లచ్చన్నాయుడు, పూడిమడక సర్పంచ్ చేపల సుహాసిని, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు దేశంశెట్టి శంకర్‌రావు, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు, చేపల వెంకటరమణ, తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యాన్ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

- కేజీహెచ్‌కు తరలింపు

రావికమతం: మండలంలోని కొత్తకోటకు చెందిన పడమటి శ్రీనివాస్(25)కు వ్యాన్ ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. శనివారం కొత్తకోట ఎస్‌ఐ విభీషణరావు తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 14న శ్రీనివాస్ అతడి ఇంటి ముందు రోడ్డుపై నడుస్తుండగా, అదే గ్రామానికి చెందిన ఆకుల వ్యాపారి వెంకటేశ్వరరావు వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ తలపై తీవ్ర గాయమైంది. వెంటనే విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గంజాయితో ముగ్గురి అరెస్ట్:
పాడేరు నుంచి పశ్చిమ గోదావరి జిల్లాకు తరలిస్తున్న గంజాయితోపాటు ముగ్గురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్‌ఐ విభీషణరావు తెలిపారు. కొత్తకోట సెంటర్‌లో ఏఎస్‌ఐ వీరిని తనిఖీ చేయగా, ఐదు కేజీల గంజాయి పట్టుబడిందన్నారు.

అధికారుల తప్పిదం వల్లే సొమ్ము చెల్లింపులో జాప్యం

- యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

యలమంచిలి: గతంలో ఇక్కడ పనిచేసిన అధికారుల తప్పిదం వల్లే టిడ్కో ఇళ్ల కేటాయించని దరఖాస్తుదారుల డిపాజిట్ల చెల్లింపుల్లో జాప్యం చోటుచేసుకుందని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల డిపాజిట్‌లు చెల్లించకపోవడంపై ఎమ్మెల్యే కన్నబాబురాజు అధికారులుపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీనిపై మున్సిపల్ చైర్‌పర్సన్ స్పందించి శనివారం తన కార్యాలయంలో అధికారులు, కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడ్కో ఇళ్లకు సంబంధించి భార్య పేరు మీద ఇల్లు మంజూరైతే, భర్త పేరు మీద డీడీలు కొందరు కట్టారని, దీని వల్ల వారి బ్యాంక్ ఖాతాలు స్టేట్‌మెంట్ వివరాలు సేకరించడంలో అధికారులు రెండు నెలలుగా విచారణ చేస్తున్నారన్నారు. వారిలో 69 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి సొమ్ము చెల్లించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో సాంకేతిక లోపం వల్ల ఈ సమస్య తలెత్తిందని, మిగిలిన కొంతమంది లబ్ధిదారుల వివరాలు పూర్తిస్థాయిలో సేకరించి వారికి సొమ్ము చెల్లిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, డీఈ వీరయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి

సీఎంకు రెండు కళ్లు

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ
- అన్నవరంలో నూతన భవనాలు ప్రారంభం



చోడవరం అన్నవరంలో నూతన భవనాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణం అన్నవరంలో గ్రామ సచివాలయం -5 పరిధి రూ. 1.50 కోట్లతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసాకేంద్రం, కమ్యూనిటీ హాలు, హెల్త్ సెంటర్ల భవనాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు చేయడంతోపాటు గ్రామ స్వరాజ్య స్థాపనకు గ్రామాల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థతోపాటు గ్రామంలోనే వైద్యం, రైతులకు వ్యవసాయ సేవలు, పంటల నిల్వలకు మినీ కోల్డ్ స్టోరేజీలు నిర్మించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తుందన్నారు. ప్రాథమిక వైద్యం అందించేందుకు సచివాలయ పరిధిలోనే హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువకు తేవడం జరిగిందన్నారు. భవనాలు నిర్మించడంతోపాటు అన్ని శాఖలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది అన్నీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, ఎంపీడీవో చైతన్య, పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనువాసరావు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, మండల అధ్యక్షుడు బొడ్డేడ సూర్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, మండల నాయకులు దొడ్డి వెంకట్రావు, మండల యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా జిల్లా స్థాయి హాకీ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఈవో వెంకటలక్ష్మమ్మ



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డీఈవో

- అంతర్ జిల్లా స్థాయి పోటీలకు అండర్ - 17 బాలికల జట్టు ఎంపిక

నక్కపల్లి: స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం జిల్లా స్థాయి హాకీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో నక్కపల్లి, యలమంచిలి, విశాఖపట్నం, పెందుర్తి, ధర్మవరం, సింహాచలం పాఠశాలల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ - 14 బాలుర విభాగం నుంచి నాలుగు జట్లు, అండర్ - 17 నుంచి ఐదు జట్లు, అండర్ - 14 బాలికల విభాగం నుంచి నాలుగు జట్లు పాల్గొని తమ ప్రతిభ కనబరిచాయి. అండర్ - 14 బాలుర విభాగంలో నక్కపల్లి బిస్ హాకీ క్లబ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు విన్నర్‌గా యలమంచిలి క్రీడాకారులు రన్నర్‌గా నిలిచారు. అండర్- 14 బాలికల విభాగంలో విన్నర్‌గా నక్కపల్లి, రన్నర్‌గా ధర్మవరం క్రీడాకారులు నిలిచారు.

అండర్ - 17 బాలుర విభాగంలో విన్నర్‌గా విశాఖపట్నం, రన్నర్‌గా యలమంచిలి క్రీడాకారులు నిలిచారు. మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను అంతర్ జిల్లా స్థాయి పోటీలకు అండర్ - 17 బాలికల ప్రాబబుల్స్‌గా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి డీఈవో విజయ వెంకటలక్ష్మమ్మ హాజరయ్యారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు టి. నాగేశ్వరరావు, ఎం. నాగేశ్వరరావు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

JOB TRAINING

- SAP BODS real Time Training & Job Placement. Min. Salary 1L/Month. Eligibility : Any Graduation & Career Gap. Ph : 99499 34949 [V- 4832]

Real Estate

FLAT FOR SALE

- 1000 Sft New 2 BHK Flat For Sale at MVP Sector -9, S/F, C/Park, No GST, Include All Price 60 Lacs. Ph : 93464 66648, 82476 62687 [V- 2145]
- 2 BHK Flats for Sale 1185 Sft, East & West Facing Under Construction at SABBAVARAM. Cont : 77998 56857, 89788 85414 [V-2138]
- 3 BHK Flat 1645 Sft Road Facing at Madhurawada Flat For Sale. Contact : 92900 76667 [V-2139]
- 2 B/R Flat 835 Sft., 2nd Floor Sujatanagar Opp : Ravindra Bharathi School 2nd Building from BRTS Road. Contact : 73963 87353 [V- 797405]
- 3BHK 1800 Sft. N/E/F Floor one Flat near Saradhapeetam, Chinnamushidiwada. Loan available. Ph : 93987 12347, 80995 26669 [V- 2716]
- 5BHK 3000 Sft. DLX Flat for sale at Hotel Daspalla Executive Court Ramnagar with Car Parking. Cont : 98491 14699 [V- 11106]
- MVP Colony, Sector-6, 2 BHK, 1100 Sft, North Facing Lift & Car Parking Available. Ph : 70323 64567, 94930 75319 [V- 11109]
- పెందుర్తి ప్రశాంతినగర్‌లో 3BHK ఫ్లాట్స్, 1390 Sft., BRTS Road కి 1/2 కి.మీ. దూరంలో అమ్మకంనకు కలవు. ఫోన్ : 98857 08968 [V-11108]
- 3 BHK 1430 Sft. West Facing Flat & 77 Sft. Car Parking in Dwarakanagar prime area for sale. Cont: 89194 40123 [V- 8432]
- Luxury Flats For Sale : 2 BHK - 1100 Sft, 3 BHK - 1550 Sft, with Car Parking, Lift, CCTV, Generator etc at H.B.Colony. Ph : 79898 51977, 96031 86667 [V- 797304]
- Flat For Sale in Visalakshinagar 2 BHK - 1050 Sft @ 6,000/-, Car Parking, Lift, etc. Ph : 79898 51977, 96031 86667 [V- 797305]
- New 3 B/R 1800 Sft + 100 Sft Car Park E/F Each Floor 1 Flat @ P.M.Palem, Nr. SBI Bank, Sri Thulasinagar. Ph : 88855 40054, 93461 39269 [V- 4904]
- 860 Sft. 2 BHK 36 Lakhs only 2 BHK N/S Facings, Ready to move, Limited Flat only, Sheelanagar, New Flats. V.A.Raju Builder. Ph : 99121 91361, 73306 75464 [V- 2693]
- 2 BHK Flat Sale @ 29 Laks Only. at Sheelanagar.. S/F, First Floor, Car Parking, 350 Metes to Main Road. Cont : 88941 99419 [V-2975]
- Tagarapuvalasa: Ready to Occupy 950 Sft E&W Facing Flats Sale in VMRDA Layout RERA Approved with all Pollutions free Zone ✆ 9866746418 [G-900]
- వేపగుంట, కృష్ణరాయపురం, 955 Sft, 2 BHK, రెడీ టు అక్యుపై గృహప్రవేశం, రోడ్ ఫేసింగ్, వాస్తు, లిఫ్ట్, కార్ పార్కింగ్ 9396558800, 9246628802 [G-7632]
- Ultra Luxury Ready to Occupy 3BHK Flats for Re Sale at RK Beach, Beach Facing Project beside Novotel Hotel. Contact: Laxmi 9052410253 [H-788554]
- లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925 sft, వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్‌పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్. 9396558800, 9246628802 [G-7658]

FARM LAND FOR SALE

- సుదీనా అగ్రో ఫామ్స్ వారి నూతన వెంచర్, కేవలం గజం661/- రూ. మాత్రమే, ఎర్రచందనం,ఫామ్‌ల్యాండ్,విజయవంతంగా 6 వెంచర్లు కంప్లీట్ చేసుకుని, 7వ వెంచర్ మీ ముందు వచ్చింది. అతిపెద్ద మెగా100ఎకరాలు వెంచర్, కనిగిరికి అతి సమీపంలో.ఫోన్ : 9030419029 [H-189692]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

HOUSE FOR SALE

- Indivdual House, 4 Floors building Around 69 Sq.yard at Allipuram. Mothly 30,000/- Rent, Coming Opposite Bengaluru Bakery Line, Main Road Allipuram. Ph : 79972 04848 [V-11110]
- పెందుర్తి క్రొత్త హైవేకి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్‌లో E/F 130 చ॥ గ॥ సెల్లార్ + 2BHK క్రొత్త ఇండిపెండెంట్ ఇల్లులు (2) నిర్మించి ఇవ్వబడును. లోన్ సౌకర్యం. ఫోన్ : 81431 42265 [V- 2718]
- 220 Sq.yds VUDA HIG Forth Phase LIG 151, 152 Old Houses For Sale at VZM, Kanapaka Ayyannapeta. Cont : 93816 21189 [V- 471]
- పెందుర్తి జాత్రాలో 130, 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ G+1, 2 BHK N/F, S/F 30' రోడ్ హైవేకి 200 మీటర్ల దూరంలో & 6 లైన్స్‌కి 1/2 కి.మీ. దూరంలో అమ్మకం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 797297]
- ఇల్లు అమ్మబడును. "55 లక్షలకి" ఇండివిడ్యువల్ 3 Floor, Single Bed Rooms, శ్రీనివాస్‌నగర్, విశాఖపట్నం. ఫోన్ : 74166 58899 [V- 10999]
- Sale,309 sq.yd site with 3bhk house for sale simhapuri layout, VUDA colony, vepagunta. Vepagunta to simhachalam road. 7729839475, 7799876245 [G-7660]

స్థలం అమ్మకం

- విజయనగరం, పద్మావతినగర్, శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ లే అవుట్‌లో వుడా అప్రూవ్ ప్లాట్ నెం. 203, 390 చ॥గ॥లు (40x80, West Facing) స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 94401 23223 [V- 2136]
- లంకెలపాలెం ఉడా లే అవుట్‌లో 333 గజాలు స్థలం అమ్మకం. సౌత్ & వెస్ట్ కార్నర్ బిట్. గజం కేవలం 6,999/- మాత్రమే. ఫోన్ : 93932 71777 [V-780434]

PLOT FOR SALE

- 220 Sq.Yds VUDA Approved Plot at Gudivada Village Near Avanthi Engg College, Tagarapuvalasa. Plot For Sale. Ph : 92900 76667 [V-2140]
- భోగాపురము నందు గల Surya లే అవుట్‌లో Sai Villas Phase-1లో హైవే నుండి 3వ Plot అమ్మకమునకు కలదు. ఫోన్ : 93463 88007 [V- 2980]
- DTCP Approval Plots for Sale Sq yard 5,999/- Only 150 Sqy to 450 Sq yards. Near Madturu petrol bunk towards Kondakarla road. Bangkok trip free. Ph : 98666 66595 [V-2135]
- శ్రీకాకుళంటౌన్, అరసవల్లి MLA మిల్క్ సెంటర్ దగ్గర 100 చ॥గ॥ (2 సెంట్లు భూమి) వైశాల్యం గల తూర్పు, ఉత్తర ఫేసింగ్ గలవి. 2 ప్లాట్లు అమ్మకమునకు కలవు. ఫోన్ : 95331 22308 [V-2134]
- GVMC 77వార్డులో 5 లక్షలకే 111 గజాలు 55 బిట్లు దగ్గరలో ఇల్లులు, బస్సులు, బజార్, స్పాట్ రిజిస్ట్రేషన్, EMI సదుపాయం కూడా కలదు. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 73864 14017 [V- 794486]
- పెందుర్తికి 4 కి.మీ దూరంలో VUDA అప్రూవ్ West Face 200 చ॥గ॥ ప్లాటు, చింతలపాలెం East Face పంచాయితీ ప్లాటు కలవు. ఫోన్ : 93482 26195 [V- 3206]
- 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 794696]
- ఎయిర్‌పోర్టు దగ్గర కొత్తపాలెం నుండి నరవ వెళ్లే రోడ్డులో పరదేశమ్మ గుడి దగ్గర పంచాయితీ లేఅవుట్ నందు E/F ప్లాట్లు అమ్మకం కలదు. ఫోన్ : 79818 69451 [V- 780433]
- లంకెలపాలెం - అనకాపల్లి హైవేకి ఆనుకొని మారేడుపూడి జంక్షన్ కమర్షియల్ స్థలం 326, 653 గజాలు (N/F). సబ్బవరం - బత్తివానిపాలెం లే అవుట్‌లో 195 గజాలు, 2 రోడ్లు కార్నర్, 40 అ॥రోడ్డు. పెందుర్తి దగ్గర గండిగుండంలో 115 గజాలు. ఫోన్ : 98851 66445 [V- 797282]
- Open Plots For Sale. VUDA Apporved Layout in Villas Project Anakapalli. Cont : 98480 39898, 70138 77535 [V-780432]
- Plot for Sale, Near Kothavalasa Clear Title with LP Number, Fully Developed 267 Sq.yards, East Facing. Cont : 70139 30509 [V- 2115]
- వేపగుంట దగ్గరలో లక్ష్మీపురం, రాంపురం మెయిన్ రోడ్‌కి దగ్గరలో ఇండివిడ్యువల్ ఇల్లులు, స్థలంలు కలవు, పెందుర్తిలో - 240 చ॥గ॥లు VUDA Site కలవు. ఫోన్ : 96421 94369 [V- 11058]
- ఆనందపురం దగ్గర VUDA అప్రూవ్ 167 మరియు 200 చ॥గ॥ Plots 40 Ft. రోడ్డుతో వెంటనే ఇంటిని కట్టుకొనుటకు అనువైన స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర : 94625 55999 [V- 2830]

TO-LET

- First Floor 100 Sft. Shop for Rent in Kasimkota Suitable for Office & Business. Cont : 76758 13632 [V- 3207]
- Shops rental First Floor 1800 Sft. Second Floor 2000 Sft. Lift available Old Dairy Farm, Aadarshnagar, Opp. Apollo Pharmacy. Ph : 94405 75284 [V- 797316]

TO-LET COMMERCIAL

- 3800 Sft. 2 Storied Building for Rent. Suitable for Banks / Offices / any Corporate Office at Madhilapuri Colony, Madhurawada. Ph : 98491 14699 [V- 11107]

Services

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10987]

OLD AGE HOME

- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797353]

SEPTIC TANK CLEAN

- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2122]

XEROX

- వినాయక చవితి ఆఫర్ : KONICA వారి A3 జిరాక్స్, ప్రింట్, స్కాన్. మొదటి 50 వేల కాపీలు ఉచితం. 3 సం॥లు అదనపు వారంటీ. శ్రీలక్ష్మి ఎంటర్ ప్రైజెస్. ఫోన్ : 98666 81666 [V- 4947]

Wanted

- Wanted Teachers for VIII - X (Eng, Maths, Phy, Biology, Social. Salary : 15k -20k P/F). LKG - V (Eng, Maths, Evs, Salary : 12k) Little Garden School. Town Kotharaod. Ph : 98486 97336 [V-5919]
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221618]
- విశాఖపట్నం మద్దిలపాలెంలో సెక్యూరిటీ గార్డులు 75 మంది కావలెను. 8 గం॥కు రూ. 12,000/-, 12 గం॥కు 16,500/- PF & ESI ఉచిత నివాసం, సబ్సిడీపై భోజన వసతి. ✆ 70939 31732 [B-1206643]
- Sunrise Online and Retail Marketing Company. Wanted Digital Marketing Staff and Photoshop Designers. Salary : 15k to 18k. Cont : 94411 34356 [V-794487]
- లేడీ రిసెప్షనిస్ట్ టెలీకాలర్ కావలెను. Qlf : 10th to డిగ్రీ, Salary 10,000/- వర్క్ లొకేషన్ మద్రిపాలెం. ఫోన్ : 99482 86429 [V- 5930]
- ఉత్తరాంధ్ర పార్టీ వాలంటీర్స్‌గా పాత జిల్లాలైన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలలో పనిచేయుటకు మహిళలు, పురుషులు కావలెను. నెలకు 5,100/ జీతం. ఫోన్ : 94940 46905 [V-11699]
- Wanted VRS/Retd., House wifes, 10th Pass. Age : 25 Yrs. & Above, Part/Full. Cont : 79894 73891 [V- 11692]
- వైజాగ్, శీలానగర్, గాజువాకలో మా ప్రముఖ షాపింగ్‌మాల్ యొక్క గోడౌన్స్ (Ware house) నందు స్టిక్కరింగ్, ప్యాకింగ్ చేయుటకు 18-35 సం॥లు గల యువతీ, యువకులు కావలెను. జీ : 9,000/- ఫోన్ : 97046 37370, 97051 94330 [V-26452]
- విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ / బెల్‌బాయ్స్ / వెయిటర్స్ & హౌస్ కీపింగ్ (F) కావలెను. సంప్ర : 92462 34599 [V- 2717]
- HR ఆఫీస్ అసిస్టెంట్, అకౌంటెంట్, హౌస్ కీపింగ్, డ్రైవర్స్ క్లీనింగ్, స్టాఫ్ ప్యాకింగ్ బాయ్స్, పోర్టులో సెక్యూరిటీగార్డులు, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. RSR, 3వ ఫ్లోర్ Only విమల్ షోరూంపై, జిల్లా కోర్టు - జగదాంబ రోడ్డు, వైజాగ్. ఫోన్ : 77029 59468 [V-1025]
- మీరు కొనలేకపోయినా 100 గజాల భూమిని (స్థలాన్నిబట్టి) కొనిపించడం ద్వారా గోల్డ్‌మనీ / హ్యాపీమనీ సంపాదించుకొనుటకు కావలసిన వారు స్వయంగా సంప్రదించగలరు. శ్రీగంధం ఫామ్‌ల్యాండ్స్ EMI కలదు. 63001 72408 [V-2130]
- కైలాసగిరి రోడ్డు దగ్గర మిల్క్‌బూత్ & ఎండాడలో జనరల్ స్టోర్స్‌లో వర్క్ చేయుటకు సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. టైమింగ్స్ 6:30 AM - 2 PM & 11AM - 7 PM, కైలాసగిరి & ఎండాడ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్ : 85009 32496, 73964 62489 [V- 797404]
- హెల్త్ రిలేటెడ్ కంపెనీలో పార్ట్‌టైమ్ వర్క్ చేయుటకు 25 సం॥ పైబడిన స్త్రీ/పు కావలెను. ఆఫీస్ : Near డైమండ్‌పార్క్. సంప్ర : 80741 16812, 95731 64527 [V- 797402]
- కొత్తవలస దగ్గర మా తోటలో ఉండి వ్యవసాయ పనులు చేయుటకు భార్యాభర్తలు కావలెను. ఇల్లు, కరెంట్ ఇచ్చి నెలకు 16,000/-. సంప్ర : 98481 10029 [V- 797298]
- Wanted Car Driver we will provide Accommodation. Qlf : 10 Pass/Fail. Near Marripalem. Ph : 84989 55446, 70084 61445 [V- 11693]
- ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 040-41892546 [G-7820]
- ప్రియంకాస్ విద్యోదయ హైస్కూల్, నీలమ్మ వేపచెట్టు దగ్గర పనిచేయుటకు స్కూల్ ఆయాలు, వాచ్‌మెన్‌లు, బాత్‌రూమ్ క్లీనర్స్ (మగ / ఆడ) వెంటనే కావలెను. జీతం : 10,000/-. సంప్ర : 81251 80019, 85228 09192, 91775 98989 [V-8960]
- రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) విజయవాడ. ఇండ్లలో ముసలివారికి సేవ చేయుటకు M/F కావలెను. భోజనం+వసతి కలదు. జీ: 15-16 వేలు ✆ 960 320 3355, 8247 500 792 [B-1206735]
- రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122 [B-1206736]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం:18K. హైదరాబాద్. Ph: 9640258899, విజయవాడ: 9640648899 [HA-612]
- రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15-16వేలు, ఫోన్ : 9618802390, 9912611122 [H-788525]
- సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. KPHB, Hyd. ఫోన్ : 8019117633 [HA-597]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221708]
- Wanted Male Class Incharges and Marketing Executives. Qualification Any Degree, Age Limit: 20 to 45 years. Place of Work Master Minds College. Vizag, Gajuwaka. Salary Negotiable. Contact: 8008556073, 9989893943 [G-4655]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.





అద్దెకు
అమ్మకం
రియల్ ఎస్టేట్
ఫర్నీచర్స్
ఆటోమొబైల్స్
కంప్యూటర్స్
సర్వీసెస్
కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

ఘనంగా కృష్ణాష్టమి ముగింపు వేడుకలు

కశింకోట : బంగారయ్యపేటలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం అన్న సమారాధన జరిగింది.

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి స్పందన



తాళ్లపాలెంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగిస్తూ పోస్టర్ల ప్రదర్శన

కశింకోట: తాళ్లపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. విశేష స్పందన లభించింది. అగనంపూడి వద్ద ఉన్న హోమీ బాబా క్యాన్సర్ ఆస్పత్రి నుంచి వైద్యులు సంగీత, తరుణ్, ఆరోగ్య సిబ్బంది వచ్చి క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్‌పై అవగాహన కలిగిస్తూ పోస్టర్‌లను ప్రదర్శించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి, పీహెచ్‌సీ వైద్యుడు రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు లగిశెట్టి భవాని, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్, హైస్కూలు విద్యా కమిటీ అధ్యక్షుడు గుమ్మడి నారాయణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ముసిలినాయుడు, చిన్ని రాజీవ్, పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

గాంధీమార్కెట్ వర్క్‌మెన్ సొసైటీ చైర్మన్‌గా శివ అప్పారావు



పొలిమేర శివఅప్పారావును సత్కరిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్ : అనకాపల్లి గాంధీమార్కెట్ వర్క్‌మెన్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్‌గా పొలిమేర శివ అప్పారావు(మణి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మార్కెట్ ఆవరణలో శనివారం జరిగిన ఎన్నికల్లో వైస్ చైర్మన్‌గా ఆడారి రమణబాబు, కోశాధికారిగా రాపేటి రాము, డైరెక్టర్లుగా పెంటకోట త్రినాథరావు, కొణతాల వెంకట కోటేశ్వరరావు, పొలిమేర వెంకట్రావు, యల్లపు సత్యనారాయణ, పిల్లా సత్యనారాయణ, కాండ్రేగుల కూర్మలు ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన సొసైటీ చైర్మన్ శివఅప్పారావును రింగ్‌రోడ్డు దాడి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ శాలువాతో సత్కరించారు.

అనకాపల్లి సినిమాలు

ఛాంగురే బంగారురాజా	:	రాజా
మార్క్ ఆంటోని	:	సత్యనారాయణస్క్రీన్-1
ది నన్	:	సత్యనారాయణస్క్రీన్-2
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి	:	షిర్డిసాయి
జవాన్	:	షిర్డిసాయి
జవాన్	:	వెంకటేశ్వర
మిస్టర్ ప్రెగ్నెంట్	:	శ్రీసత్య
ఖుషి	:	రామచంద్ర

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 293 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	4,410	4,540
రెండో రకం	4,070	4,120
మూడోరకం	3,840	4,070

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్త నిధి కేంద్రంలో 54 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్–8 యూనిట్లు, బీ పాజిటివ్–28 యూనిట్లు, బీ నెగెటివ్–1 యూనిట్, ఓ పాజిటివ్13 యూనిట్లు, ఓ నెగెటివ్–1 యూనిట్, ఏబీ పాజిటివ్ –1యూనిట్, ఏబీ నెగెటివ్–2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి యూ.లోకేష్(9703619706) నంబరును సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 484 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 429 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(08924223595)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601
సాక్షి

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు
మట్టి గణపతే ముద్దు



మట్టి గణపతి ప్రతిమ అందిస్తున్న వైకుంఠరావు



మట్టి గణపతి ప్రతిమను అందిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్: రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు హాని కలుగుతుందని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు అన్నారు. డైట్ కళాశాల దత్తతు తీసుకున్న అక్కిరెడ్డిపాలెం, మారేడుపూడి గ్రామాల్లో శనివారం ఆయన మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. అంతకుముందు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు... మట్టి గణపతి ముద్దు అంటూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డీన్ డాక్టర్ ఎస్.ఈశ్వరరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సుధీర్ పాల్గొన్నారు.

వెయ్యి మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

ప్రతి ఒక్కరూ మట్టి గణనాథుడ్ని పూజించాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక దాడి వీరునాయుడు కళాశాల ఆవరణలో ఆయన శనివారం 1000 మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయకుడ్ని పూజించి నదులు, చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా నీటి వనరులన్నీ కలుషితమై జీవరాసులు చనిపోయే ప్రమాదముందని వివరించారు. సంప్రదాయబద్ధంగా వస్తున్న మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ దయా మాధురి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

400 మట్టి విగ్రహాలు పంపిణీ

అనకాపల్లి రూరల్: కూండ్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు 400 మంది విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ అంశంపై విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు మూర్తి,నూకేష్, ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు,అప్పలరాజు, ఎం శ్రీను, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

ఓజోన్‌ను కాపాడుకుందాం



కశింకోట బాలికోన్నత పాఠశాలలో గొడుగులతో విద్యార్థుల అవగాహన ప్రదర్శన



కశింకోట బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులు ఓజోన్ పొర పరిరక్షణపై వేసిన చిత్ర లేఖనాలు

కశింకోట : కశింకోటలోని బాలికోన్నత పాఠశాలలో శనివారం ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓజోన్ పొర క్షీణిస్తే ప్రపంచానికి జరిగే హానిని వివరిస్తూ గొడుగుల ద్వారా విద్యార్థులు ప్రదర్శన జరిపారు. హెచ్ఎం స్వర్ణకుమారి వాతావరణంలో ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. దీనికి హాని కలిగితే మానవాళికి కలిగే నష్టాన్ని వివరించారు. విద్యార్థులకు ఓజోన్ పొర పరిరక్షణపై వ్యాస రచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

హరికథా కళాకారిణికి సత్కారం



భారతిని సత్కరిస్తున్న ఎంపీ సత్యవతి

అనకాపల్లిటౌన్ : తన హరికథా గానంతో ఆధ్యాత్మిక చింతన వైపు భక్తులను నెలరోజులపాటు నడిపించిన సప్ప భారతిని ఎంపీ బి.వి.సత్యవతి అభినందించారు. స్థానిక గౌరీ పంచాయతన దేవాలయంలో ఆఖరి శుక్రవారం హరికథకు హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని కలిగిస్తూ హరికథను వినిపించే శక్తి అతి తక్కువ మందికి దక్కుతుందన్నారు. భక్తుల సహకారంతో తయారు చేయించిన కంకణాన్ని భారతికి తొడిగి ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొడ్డేడ సన్యాసిరావు, కార్యదర్శి బుద్ద రమణాజీ, కోశాధికారి కర్రి శివ నారాయణ, సభ్యులు నర్సింహారావు, పెంటకోట ఉమామహేశ్వరరావు, బాలకృష్ణ, సుబ్రహ్మణ్యం, కర్రి సన్యాసిరావు, గౌరీ గీతా మహిళా మండలి సభ్యులు, అర్చకులు అంపోలు గోపాలకృష్ణ, శర్మ పాల్గొన్నారు.

చేతివృత్తుల వారికి విశ్వకర్మ యోజన పథకం



సమావేశంలో మాట్లాడుతున పరమేశ్వరరావు

అనకాపల్లిటౌన్ : విశ్వకర్మ జయంతి వేడుకలు, ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహిస్తున్న సందర్భంగా 'విశ్వకర్మయోజన పథకం' కార్యక్రమంగా నిర్వంచడం జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.పరమేశ్వరరావు అన్నారు. స్థానిక చదువులవారివీధి జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా 18 కుల వృత్తుల కోసం కొత్తగా 'విశ్వకర్మయోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు ఆయన చెప్పారు. చేతివృత్తుల వారికి శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అర్హత కలిగిన కులవృత్తుల వారు ఆన్‌లైన్‌లో వారి పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఉడా రమేష్, జిల్లా బిల్డింగ్ వర్కర్స్ కో కన్వీనర్ అలమండ శ్రీను, నాయకులు కొండబాబు, బొడ్డు నాగేశ్వరరావు, నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు.

'డీసీసీబీలో డిపాజిట్లపై అధిక వడ్డీ'



పీఏసీఎస్ వద్ద కరపత్రాలు అందిస్తున్న చైర్మన్ రాజేష్ ఖన్నా

పాయకరావుపేట : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) విశాఖపట్నం డిపాజిట్‌ల సేకరణ, అభివృద్ధికి స్థానిక పీఏసీఎస్ వద్ద డిపాజిట్ల సేకరణ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీబీ ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ డిపాజిట్‌లపై అధిక వడ్డీ ఇవ్వడం జరుగుతుందని, గోల్డ్ లోన్ పై తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సీనియర్ సిటిజన్‌లకు 8.25 శాతం వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు. డీసీసీబీలో లాకరు సదుపాయం, ఏటీఎమ్ సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్‌ఖన్నా చేతుల మీదుగా డీసీసీబీ ముద్రించిన కరపత్రాలను సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సిబ్బంది మహేష్, పీఏసీఎస్ సీఈవో పి.నాగభూషణం, సిబ్బంది, సభ్యులు ఉన్నారు.

చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి



అవగాహన ర్యాలీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, ప్రజాప్రతినిధులు

యలమంచిలి : ప్రతి ఒక్కరూ మొక్కలు విధిగా నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్, ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 యూత్ వర్సెస్ గార్బేజ్ కార్యక్రమంలో భాగంగా శనివారం యలమంచిలిలో విద్యార్థులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలసి అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓజోన్ పొర సంరక్షణకు, యువత ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని యలమంచిలి మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి వైఎస్సార్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, మున్సిపల్ మేనేజర్ ప్రభాకరరావు, డీఈ వీరయ్య, శానిటరి ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, కో ఆప్షన్ సభ్యురాలు షేక్ బీబి, పీఏసీఎస్ అధ్యక్షుడు మళ్ల కొండబాబు వైయస్సార్‌సీపీ నాయకులు దాసరి కుమార్, త్రినాథ్, మెప్మా సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాడిరైతుల సంక్షేమమే ధ్యేయం

విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్

నర్సీపట్నం: పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా విశాఖ డెయిరీ పని చేస్తుందని డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. పెదబొడ్డేపల్లి విశాఖ డెయిరీ ప్రాంతీయ కార్యాలయంలో నర్సీపట్నం యూనిట్ పరిధి సొసైటీల అధ్యక్షులతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పాడిరైతులకు మరింత ప్రోత్సహకమైన సేవలను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పాడిరైతుకు మేలు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ డెయిరీలు వస్తుంటాయి.. పోతుంటాయి.. విశాఖ డెయిరీ నిరంతరం రైతుల సేవలో ఉంటుందన్నారు. డెయిరీ మరింత అభివృద్ధి పథంలో నడిచేందుకు సంపూర్ణ సహకారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పిల్లా రమాకుమారి, శీరంరెడ్డి సూరత్యనారాయణ, గేదెల సత్యనారాయణ, రెడ్డి రామకృష్ణ, చిటికెల రాజుకుమారి, జనరల్ మేనేజర్ పి.పాండ్యరాజన్, యూనిట్ మేనేజర్ సిహెచ్. సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

స్కూటరిస్ట్‌కు తీవ్ర గాయాలు

కశింకోట: స్థానిక శివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. అనకాపల్లి నుంచి యలమంచిలి వైపు వెళ్తున్న కారు స్థానిక బంకు వద్ద రోడ్డు డివైడర్ మలుపు దాటుతుండగా, అదే మార్గంలో వస్తున్న స్కూటీ ఢీకొన్నాయి. దీంతో స్కూటీ నడుపుతున్న 40 ఏళ్ల వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పెరటి కోళ్ల పెంపకంతో అనేక లాభాలు



కోళ్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ గిరిబాబు

గొలుగొండ: పెరటి కోళ్ల పెంపకం వల్ల అనేక లాభాలు వస్తున్నాయని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు తెలిపారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో 50 యూనిట్ల కోళ్లను రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ వైఎస్సార్ క్రాంతిపథం ద్వారా 11 కోళ్లకు రైతు నాలుగు వేల రుపాయలు చెల్లించాలన్నారు. వీటి పెంపకం వల్ల ఇంటి వద్ద ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీఎం మంగ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

రావికమతం: దేశ వ్యాప్తంగా విశ్వకర్మ యోజనను అమలు చేయడానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గల్లా రాజేశ్వరరావు, సీనియర్ నాయకుడు వీరమల్లు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

మత్స్యకారుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం



ఏకగ్రీవం కొండబాబును అభినందిస్తున్న ఏఎంసీ చైర్మన్ భాస్కరనాయుడు

గొలుగొండ: ఏఎల్‌పురంలో మత్స్యకారుల సంఘం ఎన్నిక ఏకగ్రీవమైంది. శనివారం ఇక్కడ నర్సీపట్నం మార్కెట్ యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు ఆధ్వర్యంలో సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా కొండబాబు, కార్యదర్శిగా శ్రీనువాసరావులను సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని, వాటిని సభ్యులు వినియోగించుకోవాలని తెలిపారు. సభ్యులు చేపల వేట సాగించే సమయంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఐక్యంగా ఉండాలని తెలిపారు.

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్



క్రీడల పోటీల ప్రారంభోత్సవంలో ఎంఈవో చిట్టిబాబు



బాలికల హైస్కూల్లో కబడ్డీ పోటీలు

కశింకోట: కశింకోటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో రోజు శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలికలకు క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. 17 ఏళ్ల లోపు ఖో-ఖోలో కన్నూరుపాలెం హైస్కూలు, కశింకోట బాలకల హైస్కూలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. 14 ఏళ్లలోపు విభాగంలో కశింకోట బాలికల హైస్కూలు, కన్నూరుపాలెం హైస్కూళ్లు ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుచుకున్నాయి. కబడ్డీ (17 ఏళ్లలోపు)లో కశింకోట బాలికల హైస్కూలు, కొత్తపల్లి హైస్కూలు, 14 ఏళ్లలోపు విభాగంలో కశింకోట బాలికల హైస్కూలు, బయ్యవరం హైస్కూలు, త్రోబాల్ (17 ఏళ్ల విభాగం)లో కశింకోట బాలికల హైస్కూలు, వెదురుపర్తి హైస్కూలు, 14 ఏళ్ల లోపు విభాగంలో కశింకోట బాలికల హైస్కూలు, తాళ్లపాలెం హైస్కూలు, షటిల్ బాడ్మింటన్‌లో 17 ఏళ్ల విభాగంలో ఎఎస్ పేట, తాళ్లపాలెం హైస్కూళ్లు, 14 ఏళ్ల విభాగంలో వెదురుపర్తి, కశింకోట బాలికల హైస్కూలు, టెన్నికాయిట్ 17 ఏళ్ల విభాగంలో ఎఎస్ పేట హైస్కూలు, తాళ్లపాలెం గాయత్రి స్కూలు, 14 ఏళ్ల విభాగంలో వెదురుపర్తి, ఎఎస్ పేట హైస్కూళ్లు, బాల్ బాడ్మింటన్ 17 ఏళ్ల విభాగంలో ఎఎస్ పేట హైస్కూలు, తాళ్లపాలెం భార్గవి స్కూలు, 14 ఏళ్లలో ఎఎస్ పేట, కశింకోట బాలికల హైస్కూళ్లు ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందాయి. అలాగే యోగా పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయించారు. ఎంఈవో కె.చిట్టిబాబు, హెచ్ఎం స్వర్ణకుమారి, పీడీలు కమల, ప్రభాకరరావు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముగిసిన స్కూల్‌గేమ్స్

అనకాపల్లిటౌన్ : మండలస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్)పోటీలు శనివారంతో ముగిశాయి. పట్టణంతోపాటు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో గత మూడురోజులుగా జరుగుతున్న అథ్లెటిక్స్, యోగా, బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో 350 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఎజీఎఫ్ కో ఆర్డినేటర్ ఎస్‌వి.నరసింహం చెప్పారు. పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న జట్టు డిసెంబర్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు మండల జట్టు తరపున నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

డ్వాక్రా మహిళలకు కూరగాయల విత్తనాలు పంపిణీ



స్వయం సహాయక సంఘాల మహిళలకు పంపిణీ చేసిన కూరగాయల విత్తనాలు ప్రదర్శన

కశింకోట: కూరగాయల విత్తనాలు నాటి ఆరోగ్యవంతమైన పంటలు పండించుకోవాలని ఎంపీపీ కలగా లక్ష్మి కోరారు. కశింకోటలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం తక్కువ ధరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేసిన కూరగాయల విత్తనాలను పెరడు, పంట భూముల గట్లు, మడుల్లో నాటుకొని ఆరోగ్యకరమైన కూరగాయలను ఉత్పత్తి చేసి కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలన్నారు.

ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు మండల పరిషత్ సమావేశాలకు రాకపోవడం పట్ల సభ్యులు నిరసన తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇవ్వాలని, ఎక్సైజ్ సంబంధిత సమస్యలు పరిష్కరించాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, వైఎస్సార్‌సీపీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, వైఎస్ ఎంపీపీలు నమ్మి మీనా, పెంటకోట జ్యోతి, వాటర్ వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, ఎంపీడీవో వి.వి.రవికుమార్, తహసీల్దార్ జి. సత్యనారాయణ, వెలుగు ఏపీఎం ఎస్. శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి ఎన్. రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పైలా మాణిక్యం సేవలు స్ఫూర్తిదాయకం



విద్యార్థులకు పెన్నులు అందజేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని ఎం.జగన్నాథపురం ఉన్నత పాఠశాల వ్యవస్థాపకుడు, మాజీ సర్పంచ్ పైలా మాణిక్యం 11వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఎం.జె పురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాణిక్యం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాణిక్యం గ్రామానికి చేసిన సేవ, పాఠశాల అభివృద్ధికి చూపిన చొరవ గురించి గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు పెన్నులు, గ్లూకోజ్ ప్యాకెట్లు అందజేశారు. కుళాయి రాంబాబు, వెంకట రమణ,వెంకట ఈశ్వరరావు,కరెడ్ల బుల్లమ్మ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఎన్నో లాభాలు



మండల స్థాయి స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ కనభరిచిన వారికి పతకాలు అందజేస్తున్న ఎస్ఐ సన్యాసినాయుడు

అచ్యుతాపురం(అనకాపల్లి): క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు,శారీరక ధారుడ్యం మెరుగుపడుతుందని అచ్యుతాపురం ఎస్ఐ సన్యాసినాయుడు అన్నారు. కైట్స్ విద్యా విహార్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ శనివారంతో ముగిశాయి. నియోజకవర్గ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఎస్ఐ సన్యాసినాయుడు చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు. అచ్యుత విద్యాసంస్థల అధినేత పల్లె శేషగిరి రావు, మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు, కైట్స్ విద్యా సంస్థల అధినేతలు రెడ్డి చిరంజీవి, రెడ్డి గణేష్, పూడిమడక మెరైన్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, పీఈటీలు శ్యామ్, ధర్మిరెడ్డి రాజు, మనోహర్, త్రినాథ్ పాల్గొన్నారు.

క్రియాశీలక ఇంజినీర్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



విద్యార్థికి ట్యాబ్ అందిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్ : విద్యార్థులను క్రియాశీలక ఇంజినీర్లుగా తీర్చిదిద్దడమే తమ కళాశాల లక్ష్యమని డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అన్నారు. డైట్ కళాశాలలో 56వ ఇంజినీర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి రత్నాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంజినీర్ తమ కార్యనిర్వహణలో ఎన్నో అడ్డంకులు ఎదురుకోవాల్సి వస్తుందని చెప్పారు. అంతకుముందు ఏఐసీటీఈ మిషన్ అమృతసరోవర్ ఇంటర్న్‌షిప్‌లో ఫొటోగ్రఫీ చాలెంజ్‌లో జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు సివిల్ విద్యార్థులకు రూ.10వేలు చొప్పున రివార్డు, కొంతమంది విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు, ఐఈఐ కన్వీనర్ వై.హేమంత్‌కుమార్, డీన్ అకడమిక్స్ డాక్టర్ కె.పార్వతి, వివిధ ఇంజినీరింగ్ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
BAJAJ MAXIMA C (CARGO) BS VI
2022 MODEL AP39 UF 3954
Cell : 99594 47962
Door No. 9-2-20, Near Railway Station,
RING ROAD, ANAKAPALLE.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో
మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com